దేవుని యొక్క ఉపదేశము ఎంతో గంభీరమైనది. ఈ లోకములో మనం అడుగడుగున మోసగించబడుతూనే ఉంటాం. ఆయన యొక్క వాక్యం మనకు బోధించని యెడల నీవు నేను నాశన కూపంలో కూరుకుపోతాం. అయ్యో! అనేకులు మన కళ్ళముందే దౌర్భాగ్య స్థితిలో కూరుకుపోతున్నారు. దేవుడు నిన్ను నన్ను ప్రేమిస్తున్నాడు గనుక మనపై ఆయన దృష్టి ఉంది. ప్రియుడా! ఆయన దృష్టి నీపై ఉంది. దేవుని వాక్యం ఇలా చెప్తుంది - ఆయన నీ పాదములు త్రొట్టిల్లనియడు, నిన్ను కాపాడువాడు కునుకడు (కీర్తనలు 121:3).

ఔను! ఇది నిజం. నిన్ను కాపాడువాడు, నీ ప్రతి అవసరత గుర్తించగలవాడు. నీళ్ళు లేక ఎండిన భూమిలో పడి ఏ సహాయము లేక మరణమే గతి అనుకొని నిరాశలో ఉన్న హాగరును, ఆమె కుమారుని ఆయన నేత్రాలు చూసాయి గనుకనే ఎడారిలో ఆమెకు నీటి ఊటను పుట్టించాడు (ఆది.కా. 16:13,14).

దేవుని యొక్క కనుదృష్టి ఎంతో గొప్పది. మనకు కనిపించనివి, మనము చూడనివాటిని ఆయన చూస్తాడు. మరణం నుండి వారిని విడిపించి గొప్పజనముగా మార్చాడు. నేటి వరకు హాగరు సంతానం ఉన్నారు. నీకున్న పరిస్థితి ఇలాంటి ఎడారి కావచ్చు, నీకు ఏ దారి కనబడకపోవచ్చు గాని, దేవుడు నిన్ను చూస్తున్నాడు. దీన దరిద్రులు నీళ్ళు వెదకుచున్నారు, నీళ్ళు దొరకక వారి నాలుక దప్పి చేత ఎండిపోవుచున్నది, యెహోవా అను నేను వారికి ఉత్తరమిచ్చెదను. ఇశ్రాయేలు దేవుడైన నేను వారిని విడనాడను (యెషయా 41:17).

ప్రియమైన దేవుని బిడ్డ! నీవు ఎంత ఎండిపోయినా దేవుడు నిన్ను దర్శించుటకు ఇష్టపడుతున్నాడు. నీ హృదయాన్ని ఆయన వైపునకు త్రిప్పుకొనుము. నీ మనస్సు ఆయన వైపునకు మరల్చుకొనుము. ఆయన నిన్ను గొప్ప వ్యక్తిగా మార్చుకుంటాడు. దేవునికి నమ్మకముగా ఉండుము తప్పకుండా ఆయన నిను విడిపిస్తాడు.

ప్రియమైన దేవుని బిడ్డ! నిన్ను దేవుడెంతగా శిక్షించినను, నీ దురవస్థను ఆయన సహించలేడు. నీవు ఇప్పుడే ఆయన సన్నిధిలో పశ్చాత్తాపపడు. మారుమనస్సు పొందు, నీలో నున్న ప్రతి పాపమును దూరపరచుకో. అప్పుడు ఆయన తప్పకుండ నీ శ్రమ అంతటి నుండి విడిపిస్తాడు.

"నీ కన్నుల ప్రతి భాష్ప బిందువులను ఆయాన తుడిచివేస్తాడు." - ప్రకటన 21:4

**గమనిక : సీయోను సంఘ పరిచర్య ద్వారా లేదా సీయోను సందేశము ద్వారా మీరు బలపరచబడిన వ్యక్తిగత సాక్ష్యములు ఉంటే సీయోను సందేశములో ముద్రించుటకు కాగితము మీద వ్రాసి కాపరి గారికి అందజేయగలరు. ముద్రించుటలో తుది నిర్ణయం కాపరి గారిదే అని గమనించగలరు.**

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజెషన్ బాక్స్ లో వేయగలరు...**



# సీయోను సందేశం

**ఆధ్యాత్మిక సంఘ మాస పత్రిక**

**అక్టోబర్ - 2016** **సంపుటి : 2 సంచిక : 10**

**2016 సంఘ వాగ్దానము**

**అందుకు—నా కృప నీకు చాలును, బలహీనతయందు నా శక్తి పరిపూర్ణమగుచున్నదని ఆయన నాతో చెప్పెను - 2 కొరింధి 12:9**

**And he said unto me, My grace is sufficient for thee: for my strength is made perfect in weakness.**

- 2 Cor 12:9

**సంఘ కాపరి లేఖ:**

యెహోవా నిన్ను ఆశీర్వదించి నిన్ను కాపాడును గాక; యెహోవా నీకు తన సన్నిధిని ప్రకాశింపజేసి నిన్ను కరుణించు గాక; యెహోవా నీ మీద తన సన్నిధి కాంతి ఉదయింపజేసి నీకు సమాధానము కలుగజేయును గాక.

పరిశుద్ధుడు పవిత్రుడు పరమందు ఇహమందు సర్వాధికారముగల యేసుక్రీస్తు నామమున సంఘ విశ్వాసులందరికి వందనములు. సంఘ పరిచర్య పట్ల మీరందరు చూపిస్తున్న ఆశక్తిని బట్టి అభినందిస్తున్నాను.

గడచిన 9 మాసములు ప్రభువు తన కృపలో మనలందరిని కాచికాపాడి అక్టోబరు మాసములో ప్రవేశమును అనుగ్రహించినందుకు ప్రభువుకు కృతజ్ఞులముగా ఉండాలి. దావీదు మహారాజు పాడునట్లు మనము కూడ మరువకుండ ఉండాలి. " నా ప్రాణమా యెహోవాను సన్నుతించుము. నా అంతరంగమున ఉన్న సమస్తమా అంటూ ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము". అని వేల సంవత్సరముల క్రితం వ్రాసాడు. వ్యక్తిగత జీవితములో, కుటుంబ జీవితములో ప్రభువు చేసిన మేలులను బట్టి వందనస్తులమై యుండాలి.

గడచిన 4 మాసములు అమెరికా దేశములో గడిపి క్షేమముగా తిరిగి వచ్చుటకు ప్రభువు అనుగ్రహించిన సహాయమును బట్టి, మీ అందరి ప్రార్ధనలను బట్టి వందనములు. గిడియన్ సాలమన్ , ప్రతిమ దంపతులు వారి శుభములు తెలియపరిచారు.

గడచిన మాసము రెండు రాష్ట్రములలో, ప్రత్యేకముగ హైదరాబాద్ నగరములో బారి వర్షములను బట్టి అనేకులు ఇబ్బందులుకు గురియైనారు, వారి కొరకు ప్రార్ధించుట మన కర్తవ్యం.

సంఘ పరిచర్యలో రాబోయే మూడు మాసములు ప్రాముఖ్య కార్యక్రమములు జరుగవలసి ఉండగా అందరు ప్రార్ధించి పాల్గొంటారని ఆశిస్తున్న మీ సంఘ కాపారి...

- రెవ. జాన్ పాల్ రెడ్డిపోగు.

# నీ అతిశయం దేనినిబట్టి

ప్రియమైన సీయోను సందేశం పాఠకులకు యేసుక్రీస్తు నామమున శుభములు. బైబిల్ చెప్పుచున్నది యిర్మియా 9:23,24 – జ్ఞాని తన జ్ఞానం బట్టి, శూరుడు తన శౌర్యమును బట్టి, ఐశ్వర్యవంతుడు తన ఐశ్వర్యమును బట్టి అతిశయించకూడదు. అతిశయించువాడు దేనిని బట్టి అతిశయించవలెననగా భూమి మీద కృప చూపుచు నీతి న్యాయములు జరిగించుచున్న దేవునియందు అతిశయించాలని ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

ప్రియులారా! ప్రస్తుతం లోకంలో ఉన్న ప్రజలవలెనే విశ్వాసులమైన మనం కూడా ప్రభువు ఇచ్చిన ఈవులను బట్టి అనగా వస్తువులు, వాహనాలు, ఇండ్లు, చదువు, ఉద్యోగం, బలగం, జ్ఞానం, స్థితిగతులు, ఆస్తిపాస్తులను బట్టి అతిశయిస్తుంటాము కాని, వీటిని అనుగ్రహించిన ప్రభుని మరచేవారంగా, బాధపెట్టేవారంగా ఉంటాము. బైబిల్ నందు దావీదు భక్తుడు ఇలా చెప్పుచున్నాడు కీర్తనలు 20:7,8 – కొందరు గుఱ్ఱములనుబట్టి, రథములను బట్టి అతిశయపడతారు. మనమైతే మన దేవుడైన యెహోవా నామమును బట్టి అతిశయపడుదుము వారు కృంగి నేలమీద పడియున్నారు మనము లేచి చక్కగా నిలువబడియున్నాము. ఇక్కడ ఒక విషయం గమనించాలి, వేరేవాటిని బట్టి అతిశయించువారు కృంగి నేలమీద పడియున్నారు. దేవుని బట్టి అతిశయించువారు లేచి చక్కగా నిలుచున్నారు. దావీదు భక్తుడు కూడ గుఱ్ఱములు, రథములు, సైన్యము, ధనధాన్యాలు, కిరీటము, అధికారము ఇలా చెప్పుచూ వెలితే చాలా ఉన్నత స్థితిలో ఉన్నాడు కాని, అనుదినం అనుక్షణం ప్రభుని బట్టి అతిశయించేవాడు. అందుకే ప్రభుకి ఇష్టానుసారుడైన భక్తునిగా ఉన్నాడు, దేవునియందు స్థిరముగా ఉన్నాడు. కీర్తనలు 34:2 – యెహోవాను బట్టి అతిశయించుచున్నాను దీనులు దానిని విని సంతోషించెదరు. మనం ఎలాగు ఉన్నాము? ప్రభుని రుచించి ఆయనయందు ఆయననుబట్టి అతిశయిస్తున్నామా?

బైబిల్ నందు మరొక వ్యక్తిని చూద్దాం అతడే నెబుకద్నెజరు రాజు. దానియేలు 4:30,31 – "నా బలాధికారము, నా ప్రభావము, నా ఘనత, నా రాజధాని, నేను కట్టించినదికాదా అని తనలో తాను అనుకున్నాడు. వెంటనే స్వరమొకటి వినిపించింది – నీ రాజ్యం నీ యొద్దనుండి తొలగింపబడును. నీవు మనుష్యుల చేత తరమబడతావు. జంతువుల మధ్య నివాసముంటావు. పశువువలె గడ్డి మేస్తావు. ఆ గడియలోనే ఇదంతా జరిగిపోయింది. ఒక సమయంలో నెబుకద్నెజరును దేవుడే

హెచ్చించాడు, ఇశ్రాయేలు సహా అన్ని రాజ్యాలను అతనికి అప్పగించి హెచ్చించాడు. ఇది మరచి తనలో తానూ అతిశయించి ఒక్క గడియలోనే కూల్చబడ్డాడు. ఏడు సంవత్సరముల తరవాత గ్రహింపుకు వచ్చి తన కన్నులు జీవముగల దేవునివైపు ఎత్తినప్పుడు ప్రభువు మరల తన రాజ్యాన్ని ప్రభువు అనుగ్రహించాడు.



# నిన్ను నన్ను దర్శించే దేవుడు

తన యెడల యదార్ధ హృదయము గల వారిని బలపరచుటకు యెహోవా కనుదృష్టి లోకమంతట సంచారము జేయుచున్నది. 2 దిన 16:9.

దేవుని దృష్టి సిసి(CC) కెమెరా కంటే శక్తివంతమైనది. అది అన్నిటిని పరిశోధించగల సామర్ధ్యం గలది. మనము చాలా సార్లు దేవుని యొక్క కనుదృష్టిని మరచి పాపము చేస్తూ నన్ను ఎవరు చూస్తారని అనుకుంటాము. కష్టములలో ఉనప్పుడు నన్ను ఎవరు చూడడం లేదనుకుంటాము. ప్రియమైన దేవుని బిడ్డా నిన్ను చూసే కన్నులు, నీ ప్రతి పరిస్థితిని గమనిస్తున్నాయని నీవు నమ్మగలవా?

దేవునికి సమస్తమును తెలుసు, నీవు ఏ స్థితిలో ఉన్నావో దేవునికి తెలుసు. నీకున్న రోగము, నీకున్న ఆర్ధిక ఇబ్బందులు, నిరుద్యోగం, నీ హృదయంలో ఉన్న గాయములన్నియు ఆయనకు తెలుసు. నీవు ఆయనను గూర్చి ఒక్క క్షణం ఆలోచించి ఆయన వైపు చూస్తే తప్పకుండ ఆయన సహాయం నీకు లభిస్తుందని నమ్మగలవా?

దీనిని నీవు నమ్మినట్లతే ముందుగా నీకు నాకున్న ప్రతి సమస్యలోను, ఎన్నో తప్పులు మనము చేసియుంటాము. వాటిని వేరొకరిపై మోపవద్దు. నీ సమస్యలకు ఇతరులు కారణం కాకూడదు, దేవుడు అసలే కారణం కాకూడదు. ముందుగా హృదయంలో దేవుని పట్ల యధార్ధత లేదు కాబట్టి మనకు సమాధానం దూరమైనది. దీనిని గమనించాలి?

దేవుని యందు నమ్మికయుంచుటకు బదులు మనుష్యుల మీద నమ్మకం నమ్మకం పెంచుకుంటాము. మనుష్యులను నమ్ముచున్నంత కాలం మనకు సమస్యలు తప్పవు. ప్రతి విశ్వాసి నేర్చుకొనవలసిన మొదటి పాఠం ఏమనగ - దేవుని యొక్క ఆలోచనలను అనుసరించి నడుచుకొనుట నేర్చుకోవాలి, దీనిని అనుసరించక ఈ లోకం నశించినది, మరి మన సంగతి ఏమిటి?

అయ్యో నేడు యువతి యువకులకు ఘోరప్రమాదాలు జరుగుటకు కారణం? దేవుని మాట వినక పోవడమే. భార్యాభర్తలు మధ్య సమస్యలు ఎందుకు? దేవుని ఆలోచన చెప్పిన ఇంటిని కట్టుకొనక తమ స్వంత ఆలోచనల వలన పతనమైపోవుచున్నారు. నీ జీవితాన్ని దేవుని యొక్క మాట మాత్రమే నిర్మించగలదు కాని, లోకములోని ఏ వస్తువు కూడా నిర్మించలేవు. దేవుడు ప్రతి దినం తన వాక్యంతో మనలను దర్శించాలని కోరుతున్నాడు. " నీకు ఉపదేశము చేసెదను, నీవు నడువవలసిన మార్గమును నీకు బోధించెదను . నీ మీద దృష్టియుంచి నీకు ఆలోచన చెప్పెదను. బుద్ధి జ్ఞానము లేని గుఱ్ఱము వలెనైనను, కంచర గాడిద వలె నైనను మీరు ఉండకుడి" కీర్తనలు 32:8.

ప్రియులారా! మనకు ఏది ఉన్నా, అది ప్రభువు ఇచ్చినవేనని గ్రహించి ప్రభుని స్తుతించాలి. ప్రభువు వైపు తప్పా దేని వైపు మన కన్నులు చూడకూడదు. ప్రభువు వైపు చూస్తూ ఇంత గొప్ప రక్షణ ఇచ్చిన ప్రభుని స్మరిస్తూ తన ప్రాణాన్ని మన కొరకు అర్పించిన ప్రభునందే మన జీవితకాలమంత అతిశయించాలి, ఆనందించాలి. అట్టి కృప ప్రభువు మనందరికి దయచేయును గాక!

**ప్రార్థించండి:**

- **మెస్స్ ఫెలోషిప్ సహో. జాషువ, పద్మ వారి గృహములో, రెహమత్ నగర్.**
- **అక్టోబర్ 6,7,8 తారీఖులలో మహబూబ్ నగర్ లో జరిగే IEM స్త్రీల సదస్సునకు సంఘము నుండి సహోదరీలు వెళ్తున్నారు ప్రార్థించండి.**
- **అక్టోబర్ 12,13,14,15 తారీఖులలో విశాకపట్నంలో జరిగే IEM యవనస్తుల సదస్సునకు యవనస్తులు వెళ్తున్నారు ప్రార్థించండి.**






**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ వ్రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి వ్రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును.

జవాబులు వాక్యమంత వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 21**

## కీర్తనల గ్రంథము నుండి 1 నుండి 41 అధ్యాయములు

1. ఏమి చేయుట ద్వారా తనకు సహాయము కలిగెనని దావీదు అన్నాడు?
2. దావీదు హృదయము యెహోవాతో ఏమి అనెను?
3. యెహోవా మర్మము ఎవరికి తెలుసు?
4. ఎవరు పాతాళమునకు వెళ్లారు?
5. ఎందువలన శరీరము సురక్షితముగ నివసించుచున్నదని దావీదు అన్నాడు?
6. ఉత్సాహం, సంతోషం ఎప్పుడు కలుగుతుంది?
7. యెహోవా సన్నిధి ఎవరికి విరోధముగ ఉన్నది?
8. ఏది తనను ఏలకూడదని దావీదు కోరుకున్నాడు?
9. దావీదు చేతులలో దేవునికి ఏమి కనిపించింది?
10. దేవుడు మనలో ఉండే ఏ రెండు లక్షణాలను, ఎప్పుడు వెల్లడిపరుస్తాడు ?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 20 సమాధానములు:** 1. ధనము 2. హృదయము 3. యెహోవాను ఆశ్రయించాలి 4. వివాదము, చెడుతనము 5.పనుల భారము యెహోవా మీద ఉంచినప్పుడు 6. ఉపదేశము అంగీకరించువాడు 7. జీవము 8. భయభక్తులు 9. లెమూయేలు తల్లి 10. ధర్మశాస్త్రము వినబడకుండ చెవిని తొలగించుకొనిన వాని ప్రార్థన

**క్విజ్ 20 -** 1.Ch. Jyothi 2. Y. Jaya Raju 3. Y. Martha 4. B. Prashanthi 5. Charlet 6.Ruby Jyoshlin 7. K. Madhavi 8. V. Ruth 9. K. Rebecca Issac 10. Ch. Jyothi Christopher 11. Y. Mary Prasad 1. Esther 12. E. Rebecca Jayarao